# Dr.BRR Government Degree College Jadcherla
# Mahabubnagar (DIST), Telanagana State, India-509301

(Accredited by NAAC with "B⁺⁺" Grade,
An ISO 9001-2015 Institution
Affiliated to Palamuru University)

## Department of History

## STUDENT STUDY PROJECT
## ON
## " Gangapuram Jatara a Historical view"

**VI Semester**
**Academic Year 2022-23**

# STUDENT STUDY PROJECT

**ON**

**"Gangapuram Jatara a Historical view"**

**Submitted to**

# Department of History

**Dr.BRR Government Degree College Jadcherla**
**Mahabubnagar (DIST), Telanagana State, India-509301**
**(Accredited by NAAC with "B++" Grade,**
**An ISO 9001-2015 Institution**
**Affiliated to Palamuru University)**

**VI Semester**
**Academic Year 2022-23**

**C Beeraiah**
Assistant Professor of History
Dr.BRR Government College
Jadcherla-509301
Mahabubnagar District
Telangana State, India.

---

## CERTIFICATE

This is to certify that the project work entitled **"Gangapuram Jathara a Historical view"** is a bonafide work done by Deepika M.Sushma M.Navaneetha B.Bhargavi A.Lavanya the students of VI semester B.A, under my supervision in History at the Department of History Dr.BRR Government College Jadcherla during 2022-23 and the work has not been submitted in any other college or University either part or full for the award of any degree.

**Place:** Jadcherla

**Date:** 27/5/2023

**C.Beeraiah**

**Assistant Professor of** History

**History**

**Signature of External examiner**

**Signature of Internal examiner**

# DECLARATION

We hereby declare that the project work entitled with **"Gangapuram Jathara a Historical view"** is a genuine work done by us under the supervision of Sri C **Beeraiah**, Assistant .Professor, Department of History,Dr.BRR Govt.degree College,and it has not been under the submission to any other Institute /University either in part or in full, for the award of any degree.

| NAME OF THESTUDENT | CLASS | H.T.NUMBER | SIGNATURE |
|---|---|---|---|
| Deepika | III -BA | 20033006129524 | Deepika |
| M.Sushma | III- BA | 20033006156513 | M.Sushma |
| M.Navaneetha | III -BA | 20033006156512 | M. Navaneetha |
| B.Bhargavi | III -BA | 20033006129514 | B.Bhargavi |
| A.Lavanya | III -BA | 20033006129503 | A. Lavanya |
| | | | |

ACKNOWLEDGMENTS

We express our heartfelt gratitude, respect and indebtedness to Sri C.Beeraiah Assistant Professor, Department of History, Dr.BRR Government College Jadcherla for the valuable guidance ,encouragement and timely suggestions with immense patience throughout the period of work ,without which it would not have been possible to complete the work.

We express deep sense of gratitude to Dr Appiya Chinnamma, Principal of Dr BRR Government degree college Jadcherla for permitting us to do this work and also for moral and technical support during the period of our project work.

| NAME OF THESTUDENT | CLASS | H.T.NUMBER | SIGNATURE |
|---|---|---|---|
| Deepika | III -BA | 20033006129524 | Deepika |
| M.Sushma | III- BA | 20033006156513 | M.Sushma |
| M.Navaneetha | III -BA | 20033006156512 | M.Navaneetha |
| B.Bhargavi | III -BA | 20033006129514 | B.Bhargavi |
| A.Lavanya | III -BA | 20033006129503 | A. Lavanya |
| | | | |

# Index

*1.Introduction*

*2.Objectives*

*3.Review of Literature*

*4.Data Collection*

*5.Data Analysis*

*6.findings of Study*

*7.Suggestions*


*8.Babilography*

# గంగాపురం జాతర

## పరిచయం:

గంగాపురం దక్షిణ భారతదేశంలో ఉన్న ముఖ్యమైన దేవాలయాలలో ఒకటి. కేశవ నామం కలిగిన అత్యంత ప్రాచీన ఆలయం. తన రూపంతో భక్తులను సమ్మోహన పరిచే పరమాత్మను కేశవుడు అంటారు. ఈ గుడి గురించి స్కంద పురాణంలోని తీర్థకండం లో ప్రస్తావించబడింది. ఈ గుడి తెలంగాణ రాష్ట్రం మహబూబ్నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలం నుండి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. బాదామి చాళుక్యుల రాజుల పాలనలో ఈ ప్రదేశం బాగా ప్రసిద్ధి చెందినది. చాళుక్యుల కాలంలో గంగాపురం రెండవ రాజధానిగా ఉండేది. కళ్యాణి త్రైలోక్యం మల్లసోమేశ్వరుడు (క్రీ.శ 1042 క్రీ.శ 1063) అనే పశ్చిమ చాళుక్య రాజు ఈ ఆలయాన్ని నిర్మించినారు. అప్పటినుంచి ఈ ప్రదేశం త్రైలోక్య మల్ల కేశవపురం అని పిలవబడింది అని పశ్చిమ చాళుక్యుల గంగాపురం శాసనం ద్వారా తెలుస్తున్నది.ఇంతకుముందు మయపురం మటిపురం మరియు దూరిపురం మొదలైన పేర్లతో ఈ ప్రదేశం పిలువబడింది. తరాలు మారిన యుగాలు మారినా కాలం కర్పూరం గా కరిగిపోయిన ఈ ఆలయం చెక్కుచెదరకుండా ఉండడం అనేది చాళుక్యుల గొప్పతనాన్ని తెలియజేస్తున్నది. గ్రామంలో అనేకమైన ప్రాచీన శిధిలాలయాలు నిర్మాణాలు ఉన్నాయి వాటి గురించి కూడా చాళుక్యుల శాసనాలు తెలుపుతున్నాయి.


GPS Map Camera
Gangapur, Telangana, India
Q5FQ+CWG, Gangapur, Telangana 509301, India
Lat 16.773521°
Long 78.189858°
19/05/23 12:45 PM GMT +05:30
Google



శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం పండగ రథసప్తమి రోజున జరుపుకుంటారు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటారు.1880 కి ముందు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి కి కళ్యాణం 5 రోజులు మాత్రమే నిర్వహించి తెప్పోత్సవం జరిపేవారు. బ్రహ్మోత్సవ గట్టాలలో రథోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 128 ఏళ్లుగా ఇది ఎంతో ఆడంబరంగా జరుగుతుంది.

రాష్ట్రంలో రెండో అతిపెద్ద రథంగా చెన్నుని రథం పేర్కొంది. 1879లో దుర్గి వాస్తవ్యుడు కుచనపల్లి నారాయణ పంతులు 60 అడుగుల ఎత్తు 6 అంతస్తులతో పదివేల రూపాయలు వెచ్చించి చెన్నకేశవ రథం రూపొందించినారు. 1880 ఏప్రిల్ 29న ప్రధమ రథోత్సవం నిర్వహించారు. 1880లో వ్రతం నిర్మాణం అయిన తర్వాత అప్పటి నుంచి రథోత్సవం నిర్వహిస్తున్నారు. దీంతో తెప్పోత్సవం మరుగున పడింది. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ త్రయోదశి నుండి స్వామివారికి జరిగే బ్రహ్మోత్సవాలలో బాగంగా చైత్ర బహుళ పూర్ణిమనాడు కళ్యాణం ఆ తర్వాత ఐదవ రోజు చైత్ర బహుళ పంచమి నాడు రథోత్సవం జరుగుతుంది. ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి మాఘ మాసంలో చివరి శనివారం రోజున గంప తిరునాళ్లను గంప జాతర పేరున నిర్వహిస్తారు.

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో మహోన్నత కమనీయమైన శిల్పకళా యశస్సు కనువిందు చేస్తుంది. చెన్నకేశవ స్వామి బహు సుందర మూర్తిగా స్థానిక భంగిమలో గర్భాలయంలో అభీష్ట ప్రదాయకుడై అలరాలుతుంటాడు, వీరరసోపేత మూర్తిగా మీసకట్టుతో శంకు చక్రాలతో తిరుణామాలతో సర్వాలంకుడిగా దర్శనం ఇస్తాడు.  ఈ ఆలయం ఏక కూటాలయ వాస్తు రీతిలో నిర్మితమైంది. కృత్యాలపై బంధ శిల్పకళా భక్తుల్ని ఆకట్టుకుంటాయి.

రాష్ట్ర రహదారి జిల్లా రహదారి గ్రామం గుండా పోతున్నాయి. జాతీయ రహదారి గ్రామం నుండి ఐదు కిలోమీటర్ల లోపు దూరంలో ఉంది ప్రధాన జిల్లా రహదారి గ్రామం నుండి ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉంది గ్రామంలో తారు రోడ్డు కంకర రోడ్డు మట్టి రోడ్డు ఉన్నాయి. ఇక్కడికి వెళ్లడానికి బస్సు సౌకర్యం కూడా ఉన్నది జాతర సమయంలో ప్రత్యేక బస్సులను నిర్వహిస్తారు.

## లక్ష్యాలు:

- బాదామి చాళుక్యులు యొక్క వాస్తు శిల్పకళ గురించి తెలుసుకోవడానికి
- చాళుక్యుల యొక్క సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవడం
- నాటి సమాజంలోని సామాజిక పరిస్థితులను గురించి తెలుసుకోవడం
- మతం గురించి తెలుసుకోవడం

- శిల్పకళ గురించి తెలుసుకోవడం
- వాతర్ల గురించి తెలుసుకోవడం

## సమీక్ష:

- పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్య చరిత్రలో గంగాపురాన్ని ఘనంగా ప్రస్తావించడం జరిగింది.
- వెంకయ్య కవి రామరాజు యందు గంగాపురం గుడి గురించి వివరించినాడు.
- గంగాపురం చెన్నకేశవ స్వామి అనే యక్షగానం బహు ప్రాచుర్యంలో ఉంది.
- వికీపీడియా ద్వారా సమాచారం సేకరణ జరిగింది.
- ఈటీవీ తెలంగాణ న్యూస్ ఛానల్ ద్వారా వచ్చే తీర్థయాత్ర ప్రోగ్రాం ద్వారా సమాచారాన్ని సేకరించాము.

## మెథడాలజీ:

పరిశోధకులు primary Source of data లో భాగంగా గంగాపురం దేవాలయాన్ని సందర్శించి అక్కడివారిని దేవాలయానికి సంబంధించిన వివిధ అంశాలను అడిగి సమాచారం సేకరించాము అలాగే దేవాలయానికి సంబంధించిన వివిధ పేపర్స్ లో వచ్చిన వ్యాసాలు పుస్తకాలు ఇంటర్నెట్ లోని వ్యాసాలను అధ్యయనం చేయడం జరిగింది.

## డేటా విశ్లేషణ:


గంగాపురంలో చోళ వంశ రాజుల నిర్మించిన ఒక పురాతన దేవాలయం ఉంది అదే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి. లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఈ ఆలయంలో లక్ష్మీ సమేత స్వయంభుగా వెలసినాడు. కళ్యాణి త్రైలోక్య మల్ల సోమేశ్వరుడు అనే చాళుక్య రాజు ఈ ఆలయాన్ని (1042-1063) నిర్మించినాడు. అప్పటినుంచి ఈ ఆలయం త్రైలోక్యం మల్ల కేశవపురం అని పిలవబడింది. ఈ ఆలయాన్ని కృతయుగంలో మత్స్యపురి, అని త్రేతా యుగంలో దురిత కోలాపురం అని, ద్వాపర యుగంలో మాయాపురం అని పిలిచేవారు అని స్కంద పురాణంలోని తీర్థ ఖండం ద్వారా వెల్లడి అవుతుంది. పశ్చిమచాళుక్యుల శిల్పకలకు వాస్తు నిర్మాణానికి ఈ ఆలయం గొప్ప నిదర్శనం గా చెప్పవచ్చు. ఆలయంలో శిరిశాల ప్రాంగణంలో రెండు ప్రాకారాలతో ఎత్తయిన అధిష్టానం పై తూర్పు ముఖంగా ఏక కూటాలయ వాస్తు రీతిలో నిర్మితమైంది. ప్రాకార కృత్యాలపై బంధశిల్పకళ భక్తులని ఆకట్టుకుంటున్నాయి. ప్రధమ ప్రాకార కృత్యాలపై ఉన్న బారులు తీరిన ఏనుగుల శిల్పాలు పలు నగీషీలు ఇతర విలక్ష నగిషీలు ఆకట్టుకుంటున్నాయి.





చెన్నకేశవ స్వామి ఆలయం ద్వారా పశ్చిమ చాళుక్యులు యొక్క వాస్తు శిల్పకలను మనం తెలుసుకోవచ్చును. పశ్చిమ చాళుక్య సామ్రాజ్యం 10 మరియు 12వ శతాబ్దాల మధ్య దక్షిణ భారతదేశంలోని పశ్చిమ దక్కన్ లో ఎక్కువ భాగాన్ని పాలించిరి. చాళుక్యుల వలన దక్షిణ భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని మరియు కర్ణాటక చరిత్రలో ఒక స్వర్ణ యుగాన్ని సూచిస్తుంది. చాలుకీలు భారతదేశంలోని దక్కన్ పీఠభూమిని 600 సంవత్సరాల పైగా పాలించారు ఈ కాలంలో వారు మూడు దగ్గర సంబంధం ఉన్న కానీ వ్యక్తిగత రాజవంశాలుగా పాలించారు. చాళుక్యుల రాజధాని అయినా బాదామి కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలో ఉన్నది. చాళుక్యులం మూలపురుషుడు జయసింహా వల్లభుడు. బాదామి చాళుక్య వంశస్థాపకుడు ఒకటవ పులకేసి. చాళుక్యుల గురించి ముఖ్యంగా ఐహులు శాసనం తెలుపుతున్నది. ఐ హోల్ శాసనం ను రెండో పులకేసి ఆస్థాన కవి అయిన రవి కీర్తి రచించినాడు. చాళుక్యులు వైష్ణవ మతాభిమానులు అయినప్పటికీ పరమత సహనాన్ని కలిగి ఉన్నారు. బాదామి చాళుక్యులు అని మలి చాళుక్యులు లేదా పశ్చిమ చాళుక్యులు అని పిలుస్తారు. బాదామి చాళుక్యుల కాలంలో అభివృద్ధి చెందిన దేవాలయ వాస్తు శైలి వేసార. దేవాలయ పట్టణంగా పేరు పొందిన చాలుక్యపట్టణం. బాదామి చాలా రాజధాని అయిన కర్ణాటకలోని బాదామి ప్రాంతంలో బాదామి చాళుక్యుల కట్టడాలను మనం చూడవచ్చు. వీరు బాదామి గృహాలయాలను నిర్మించినారు. ఈ గుహాలయాలలో హిందూ బౌద్ధ జైనా మతాలకు చెందిన దేవాలయాలు మనకు కనిపిస్తాయి. బాదామి గృహాలయాలు ఎర్రని రాత్తో నిర్మించబడ్డాయి గుహలు ఆలయాలతో పాటు ఇక్కడ సరోవరం కూడా ఉంది. ఈ గుహాలయాలలో: మొదటి గుహాలో: శివుడు ఉంటాడు. రెండవ గుహాలో: విష్ణుమూర్తి అవతారం. మూడవ గుహాలో: జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నాయి. నాలుగవ గుహాలో: బౌద్ధ మతానికి సంబంధించిన కట్టడాలు చూడవచ్చు.


ఆలయంలో గోడల పైన పలు విష్ణు స్వరూపాలతో పాటు బ్రహ్మ మహేశ్వరి కౌమారి వైష్ణవి చాముండి వారాహి ఇంద్రాణి విగ్రహాలు గోచరమవుతాయి. చెన్నకేశవ స్వామి బహు సుందర మూర్తిగా స్థానక భంగిమలో గర్భాలయంలో అభీష్ట ప్రదాయకుడై అలా లారుతుంటాడు వీరరసోపేత మూర్తిగా మీసకట్టుతో శంకు చక్రాలతో తిరుణామాలతో సర్వాలంకుడిగా దర్శనమిస్తాడు.




ఆలయం ప్రథమ ప్రాకార తద్భాగంలో ఈశాన్య దిశలో రాతిమెట్లతో సోపానాకృతిలో లోతైన పుష్కరి ఉంది ఇది నేటికి చెక్కుచెదరకుండా ఉండడం ప్రసిద్ధి దీని మెట్లు మొత్తం రాతితో నిర్మించబడి ఉన్నాయి. ఈ పుష్కరిలో మునిగిత జడ్చర్ల లోని శ్రీ రంగనాయక స్వామి గుట్ట పుష్కరిలో తేలుతారని వాడుకలో ఉన్నది.



బాదామి చల్లకిలో చరిత్రకు ప్రముఖ ఆధారంగా ఉన్న ప్రాంతం కృష్ణ తుంగభద్రాల సంగమ స్థలమైన జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ పట్టణం చుట్టుపక్కల ప్రాంతాలు రాజధాని బాదామి ప్రముఖ కేంద్రాలైన ఐ హోల్ పట్టడకల్ తర్వాత అంతటి గొప్ప నిర్మాణ నిర్మాణాలు ఉన్న పట్టణం అలంపూర్ చరిత్రకు ఆధారాలు ఇక్కడే అద్భుతమైన అలయాలు శాసనాలు వీటిలో కూడలి సంగమేశ్వర అలయం ఒకటి నాగర్ కర్నూల్ జిల్లా వడ్డేమాన్ చిన్న మారూరు పెద్ద మారరు అముదాలపాడు పల్లిపాడు వనపర్తి జిల్లా పానగల్లు ఇవన్నీ బాదామి చాళుక్యుల శాసనాల్లో ప్రస్తావించిన గ్రామాలు. బాదామి చాళుక్యులు నగర మరియు ద్రావిడ శైలులను మిళితం చేశారు గృహ దేవాలయాలు మరియు నిర్మాణాత్మక దేవాలయాలు భూమి పైన నిర్మించబడ్డాయి. చాళుక్యులు వారి ప్రముఖ కేంద్రమైన పట్టాడకల్లో సంగమేశ్వర దేవాలయంలో క్రీస్తుశకం 725 లో నిర్మించారు. వీరి కట్టడాలలో మనం ముఖ్యంగా రాతి కట్టడాలను చూడవచ్చు. బాదామి చాళుక్యులు కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్ర తమిళనాడులోని కొన్ని ప్రాంతాలను పరిపాలించినారు.




బాదామి చాళుక్యులు గుహలు.






అలంపూర్ దేవాలయం.










Jogulamba
Temple

గంగాపురం చెన్నకేశవ స్వామి ఆలయాన్ని కూడా వీరు ఈ నిర్మాణ శైలిలోనే నిర్మించారు.

## ప్రాబల్యంలో ఉన్న కథనాలు:

గంగాపురం అనే పేరు ఎలా వచ్చింది?


పూర్వం దేవసేనుడు అనే రాజు కరువుతో అల్లాడుతున్న తన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం గంగాదేవికి తపస్సు చేసి గంగాదేవిని రప్పించాడు. గంగాదేవి ఇక్కడ దేవసేన నదిగా నెలకొని ఉంది అందుకే ఈ ప్రాంతానికి గంగాపురం అనే పేరు వచ్చింది.

చెన్నకేశవుడికి కేశవ అనే నామం ఎలా వచ్చింది?

గజేంద్రుడుని రక్షించడంతో శంకు చక్రాలు తారమారవుతాయి కేశి అనే రాక్షసుడుతో 12 సంవత్సరాలు యుద్ధం చేసి ఆ రాక్షసుడు ని చంపడం వల్ల ఆ రాక్షసుడు పేరు మీదుగా చెన్నకేశవ అనే పేరు వచ్చింది.

ఈ దేవాలయంలో ఒక రాతి స్తంభం ఉన్నది అదే ఆనాటి రాజుల యొక్క రాతే స్తంభంగా మనం గుర్తించవచ్చు మనసులో ఏదైనా కోరుకుంటే పైకి లేపవచ్చును అనే నమ్మకం ప్రజలలో ఉన్నది కావున ప్రత్యేక ఉత్సవాలలోనూ శనివారాలలోనూ ప్రజలు శ్రీ చెన్నకేశవ స్వామి దర్శనానికి వచ్చినప్పుడు దాన్ని లేపడానికి ప్రయత్నిస్తుంటారు.


realme


realme

ఈ దేవాలయం చుట్టూ మట్టి గోడ ప్రాకారం ఉండడం ఎంతో విశిష్టమైనది. ఎన్ని తరాలుగా ఆ గోడ అలాగే ఉండడం ప్రత్యేకం. ఇంకా ఈ దేవాలయానికి దగ్గరలో కొన్ని నిర్మాణాలను మనం చూడవచ్చు. ప్రతి సంవత్సరం శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తుంటారు దానిని చూడడానికి కన్నుల పండుగగా ఉంటుంది.

ప్రచార కథనం:

చెన్నకేశవ స్వామి బీబీ నాంచారిని వివాహం చేసుకున్నప్పుడు ఇది నచ్చని ముస్లిమ్స్ ఆయనను వెంబడించినప్పుడు గంగాపురం ఆలయానికి వచ్చి కొలువుదీరి నాడు అని అక్కడ ప్రజలు చెప్పుకుంటున్నారు.

## గుర్తించిన అంశాలు:

- బాదామి చాళుక్యులు అక్క వాస్తు శిల్పం గురించి
- గంగాపురం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం చుట్టూ మట్టితో కట్టబడిన ప్రాకారం
- ఆలయ గోడల పైన వివిధ రకాల శిల్పాలు
- బాదామి చాళుక్యులు మత విధానం
- దేవాలయంలో గణపతి విగ్రహం ప్రత్యేకంగా కనిపించడం
- గ్రామంలో పురాతన కట్టడాలు

## సూచనలు:

- భవిష్యత్ పరిశోధకులు గుడినే కాకుండా దేవాదాయ శాఖను కూడా సంప్రదించి వారి పరిశోధనలు మరింత విస్తృతపరచవచ్చు.
- దేవాలయ పరిరక్షణకు చేపట్టవలసిన పరిరక్షణపై భవిష్యత్తు పరిశోధికులు దృష్టి పెట్టవచ్చు.

## గ్రంధాలు:


- పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్య చరిత్ర.